


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, డిసెంబర్ 14, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



# అల్లు అర్జున్ అరెస్టు

## హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చినా రాత్రంతా చంచల్‌గూడ జైల్లోనే..

## సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు.. అరెస్టు నుంచి అర్ధరాత్రి దాకా ఉత్కంఠ

- శుక్రవారం ఉదయం ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు
- చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌లో గంటన్నరపాటు విచారణ
- గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు.. నాంపల్లి కోర్టుకు తరలింపు
- 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు
- మధ్యంతర బెయిల్ ఇచ్చిన హైకోర్టు
- తీర్పు కాపీ అందకపోవడంతో రాత్రి జైల్లోనే..
- మంజీరా బ్యారక్‌కు తరలింపు.. రిమాండ్ ఖైదీ నంబర్ 7697 కేటాయింపు
- నేటి ఉదయం విడుదల కానున్న అల్లు అర్జున్

2లో

పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా ఈ నెల 4న ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్‌ను శుక్రవారం అరెస్టు చేశారు. అక్కడి నుంచి చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలింపు, గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు, నాంపల్లి హైకోర్టులో వాదనలు, రిమాండ్ విధింపు, చంచల్‌గూడ జైలుకు తరలింపు అంతా నాటకీయ పరిణామాల మధ్య జరిగిపోయాయి.



## విద్యారంగంలో సంస్కరణలు తప్పవు

ఇప్పుడు అమలు చేయకపోతే విద్యావ్యవస్థ మునుగడకే ప్రమాదం

ఉపాధ్యాయ సంఘాలతో భేటీలో లోకేశ్

2లో



## ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్‌కు త్వరలో నోటీసులు!

### రంగం సిద్ధం చేస్తున్న ఏసీబీ

హైదరాబాద్: ఫార్ములా-ఈ రేస్ కోసం విదేశీ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.46 కోట్లు బదలాయించారన్న కేసు దర్యాప్తులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు త్వరలో నోటీసులు జారీ చేయనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.



## వెనకబడిన జిల్లాల గ్రాంట్

# 1800 కోట్లు ఇవ్వండి

- తెలంగాణకు ఆర్థిక చేయూతనివ్వండి
- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని త్వరగా పూర్తి చేయండి
- కేంద్ర మంత్రులు నిర్మల, వైష్ణవ్‌కు సీఎం వినతి
- ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లు ఇప్పించండి

న్యూఢిల్లీ, డిసెంబరు 13 : తెలంగాణకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన రైల్వే ప్రాజెక్టులనూ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో శుక్రవారం ఆయన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను

(మిగతా 2వ పేజీలో)

## ఫార్ములా-ఈ రేస్..

# కేటీఆర్‌పై కేసు!

- రేపోమాపో ఏసీబీ నోటీసులు
- దర్యాప్తునకు గవర్నర్ అనుమతి
- చట్టపరంగా విచారించేందుకు మార్గం సుగమం
- ఇప్పటికే అర్వింద్‌కుమార్‌ను ప్రశ్నించిన ఏసీబీ
- విదేశీ కంపెనీకి రూ.55 కోట్లు ఇవ్వడంపై విచారణ





# రైతులను పూజించే ప్రభుత్వం మాది

- సంక్రాంతి తర్వాత రైతు భరోసా..
- కాలువలు తెగితే అధికారులపై చర్యలు..
- ఐదేళ్లపాటు సన్నాలకు 500 బోనస్
- త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ: ఉత్తమ్
- నిజాంసాగర్ నీటిని విడుదల చేసిన మంత్రి

రైతులను పూజించే ప్రభుత్వం తమదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఇక నుంచి పంట బీమాతో పాటు సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పారు. మానవ తప్పిదాలతో కాలువలు తెగితే ఊరుకోమని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త లష్కర్‌లను నియమించబోతున్నామన్నారు. త్వరలోనే 1,300 మంది ఉద్యోగాలను భర్తీ చేయనున్నామని, దీనికోసం నియామక ప్రక్రియ చేపట్టాలని టీజీపీఎస్సీకి లేఖ రాశామని తెలిపారు. శుక్రవారం ఆయన కామారెడ్డి జిల్లాలోని

(మిగతా 2వ పేజీలో)



## మోహన్‌బాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ

::: జర్నలిస్టుపై దాడి కేసులో ముందస్తు బెయిల్‌కు నో



## 2030 నాటికి 20 గిగావాట్ల హరిత విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం: భట్టి విక్రమార్క



## రేవంత్‌ను ఎందుకు అరెస్ట్ చేయరు?: హరీష్‌రావు

# తెలంగాణ ప్రభుత్వం ఫోర్త్ సిటీ ప్రకటనతో రియల్ ఎస్టేట్ జోరు..
# రియల్ ఎస్టేట్ రంగానికి జీవం పోసిన ఫోర్త్ సిటీ ప్రకటన!

## ఫోర్త్ సిటీ ఏరియాలో భూమిపై ఇన్వెస్ట్ చేయడానికి దేశ నలుమూలల నుంచి వస్తున్న ఇన్వెస్టర్లు

**ప్రభుత్వం ఫోర్త్ సిటీ ప్రకటనతో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒక్కసారిగా ఊపందుకుంది , ఫోర్త్ సిటీ ఏరియాలో మహేశ్వరం మండలం లో విప్రో ఎలక్ట్రానిక్ సెజ్, సిడ్నీ బ్యాటరీస్, మలబార్ గోల్డ్ మ్యానుఫ్యాక్టరింగ్ కంపెనీ, సంతూర్ సోప్ కంపెనీ, శ్రీశైలం హైవే నుంచి తిమ్మాపూర్ వరకు 200 ఫీట్ల రోడ్డు నిర్మాణం, త్రిబుల్ ఆర్ కు 7. కిలోమీటర్లు ఉండడంతో మహేశ్వరం మండలం వైపు భూమి మీద ఇన్వెస్ట్ చేయడానికి రాష్ట్ర నలుమూలల నుంచి మహేశ్వరం మండలం వైపే దృష్టి పెట్టారని తెలుస్తుంది, ఇక్కడ ప్రధానగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతుండడంతో అందరి దృష్టి మహేశ్వరం మండలం వైపు మళ్ళిందని పలువురు ప్రముఖ విశ్లేషకులు , రియల్ ఎస్టేట్ అధినేతలు తెలుపుతున్నారు**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఫోర్త్ సిటీ వైపే రియల్ ఎస్టేట్ జోరుగా జరుగుతుందని తెలిపారు, మహేశ్వరం మండలంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని భూమిపైన ఇన్వెస్ట్ చేయడానికి ఎవరిని అడిగిన మహేశ్వరం మండలం లోనే ఇన్వెస్ట్ చేయాలని ప్రతి ఒక్కరు తెలుపుతున్నారని అన్నారు విప్రో ఎలక్ట్రానిక్ సేజ్, సిడ్నీ బ్యాటరీస్, మలబార్ గోల్డ్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ, సంతూర్ సోప్ కంపెనీ, అతి సమీపంలో ఉండడంతో ఇక్కడ ఇక్కడ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుండడంతో ఇన్వెస్టర్లంతా మహేశ్వరం మండల వైపై చూస్తున్నారని అన్నారు, శ్రీశైలం హైవేకి కొత్తూరు హైవేకి నడుమ ఉండడం, శ్రీశైలం హైవే నుంచి తిమ్మాపూర్ వరకు 200 ఫీట్ల రోడ్లు నిర్మాణాలు చేపట్టడం, త్రిబుల్ ఆర్ సమీపంలో ఉండడం ఎల్ బి నగర్ నుంచి 35 నిమిషాల్లో సైటుకు చేరుకోవచ్చని, మహేశ్వరం పట్టణ కేంద్రంలో( వై టి డి ఏ ) లేఔట్ లో ప్లాట్ కొంటే 200 గజాలకు 56 లక్షలు అవుతున్నాయని ఫామ్ లేఔట్ లో 242 గజాలతో 2 గుంటల భూమి కేవలం 24 లక్షల కే వస్తుందని, ఫ్రూట్స్ ప్లాంటేషన్ తో అందివ్వడంతో కస్టమర్లు ఇంట్రెస్ట్ చెబుతున్నారని అన్నారు

**- ప్రముఖ భ్రమరాంబికా ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్**



తెలంగాణ ప్రభుత్వం ఫోర్త్ సిటీ ప్రకటనతో రియల్ ఎస్టేట్ జోరు.. రియల్ ఎస్టేట్ రంగానికి ప్రాణం పోసిన పోర్ట్ సిటీ ప్రకటన ప్రభుత్వం ప్రకటించిన ఫోర్త్ సిటీలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహేశ్వరం మండలంలో ( హెచ్ ఎండిఏ) లేఔట్ లో 28000/ గజం చొప్పున 200 గజాలు కొంటే 56 లక్షల అవుతుందని, కలసపాటి డెవలపర్స్ గ్రీన్ ఫీల్డ్స్ లో రెండు గుంటల భూమి 242 గజాల భూమి 24 లక్షలకే వస్తుంది దీనితోపాటు పచ్చని వాతా వరణం తో ఎన్నో రకాల ఫ్రూట్స్ ప్లాంటేషన్ చెట్లతో లభిస్తుందని, తక్కువ ధరలో ఫామ్ లేఔట్ లోనే ఇన్వెస్ట్ చేయడానికి రాష్ట్ర నలుమూలల నుంచి కస్టమర్లు వస్తున్నారని తెలిపారు.

**ప్రముఖ జిశాన్**
**ప్రాపర్టీ అధినేత- మహమ్మద్ జిశాన్ అలీ**




భాగ్యనగరంలో రోజు రోజు పెరిగిపోతున్న పొల్యూషన్ తో ఇబ్బంది పడుతున్న ఇన్వెస్టర్లు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు ,ఉద్యోగస్తులు, పర్యావరణం పై అవగాహన కోసం సెలవుల్లో కుటుంబ సభ్యులతో గడపడానికి మహేశ్వరం మండలంలో కలసపాటి డెవలపర్స్ వారి గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్ లో ఎన్నో రకాల ఫ్రూట్స్ ప్లాంటేషన్ తో పచ్చని వాతావరణం ఏర్పాటు చేయడంతో ఇన్వెస్టర్లు పర్యావరణంపై ఫామ్ లేఔట్ లోనే ఇన్వెస్ట్ చేయడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు నగరానికి అతి సమీపంలో ఫోర్త్ సిటీగా అభివృద్ధి చెందుతున్న మహేశ్వరం పట్టణ కేంద్రంలో ఉన్న ఫామ్ లేఔట్ లో వారంతర సెలవుల్లో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపచ్చని, ధర 9.999/ తక్కువగా ఉండడంతో అందుకే ప్రతి ఒక్కరు గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్ పై కస్టమర్లు మక్కువ చూపుతున్నారని అన్నారు

**- ప్రముఖ సాహితీ ప్రాపర్టీస్ అధినేత నలుగురు శ్రీనివాస్ గౌడ్**

# సినీ నటులు సైనికులా?

ఎవరూ ఎందుకు ప్రశ్నించటంలేదని నిలదీశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం.. శుక్రవారం ఎజెండా ఆజ్‌తక్ కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై తన అభిప్రాయాలు వెల్లడించారు. 'అల్లు అర్జున్ ఒక సినిమా నటుడు మాత్రమే. సినిమాకు డబ్బులు పెట్టారు.. డబ్బులు వసూలు చేసుకున్నారు'అని సీఎం అన్నారు. ఆయన అరెస్టు విషయంలో తన ప్రమేయం లేదని స్పష్టంచేశారు. పుష్ప సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో అల్లు అర్జున్ తన పేరును చెప్పకపోవటం వల్లనే అరెస్టు చేశారన్న విమర్శలను సీఎం తోసిపుచ్చారు.

### రాజ్యాంగ హక్కులు అందరికీ సమానమే..

అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం భారత పౌరులందరికీ సమాన హక్కులు ప్రసాదించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'గతంలో సల్మాన్ ఖాన్, సంజయ్ దత్ ఎందుకు అరెస్ట్ అయ్యారు? దేశంలో సామాన్య ప్రజల నుంచి ప్రధానమంత్రి వరకు అందరికీ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగానే చట్టం పనిచేస్తుంది. పుష్ప%-%2 బెనిఫిట్ షోకు మేమే అనుమతి ఇచ్చాం. కానీ, తొక్కిసలాట జరిగిన థియేటర్ వద్ద సరైన భద్రతా ఏర్పాట్లు చేయని కారణంగానే ఆ ఘటన జరిగింది. తొక్కిసలాటలో ఒక మనిషి ప్రాణం పోయిన తర్వాత కూడా కేసు పెట్టకపోతే సినిమా నటుడికి ఏమైనా కొత్త రాజ్యాంగాన్ని తయారుచేశారా అని మీరే ప్రశ్నిస్తారు కదా? నేరం జరగడానికి కారణం ఎవరు అనేది మాత్రమే ప్రభుత్వం చూస్తుంది. సినిమా స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏమీ ఉండదు'అని స్పష్టంచేశారు.

### అల్లు అర్జున్ హంగామా వల్లే ఘటన

సినిమా థియేటర్ వద్ద అల్లు అర్జున్ హంగామా చేయటం వల్లనే తొక్కిసలాట జరిగిందని సీఎం అన్నారు. 'అల్లు అర్జున్ కారులోంచి బయటికి వచ్చి చేతులూపి హడావిడి చేశారు. దాంతో జనం పెద్ద ఎత్తున ఎగబడ్డారు. కంట్రోల్ కాలేదు. ఆయనను ఈ కేసులో ఏ1గా కాకుండా ఏ11 గా చేర్చారు. అక్కడ మహిళ ప్రాణం పోయింది.. అందుకు ఎవరు బాధ్యులు? ఆమె కొడుకు ఇంకా కోమాలోనే ఉన్నాడు. కోమా నుంచి బయటికి వచ్చిన తర్వాత ఆ పిల్లవాడికి పోయిన తల్లిని తెచ్చివ్వగలరా?'అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 'అల్లు అర్జున్ నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. నేను అతనికి తెలుసు. అల్లు అర్జున్ మామ చిరంజీవి కాంగ్రెస్ మనే. ఆయనకు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి నాకు బంధువు. ఈయన కూడా కాంగ్రెస్ నేతనే'అని పేర్కొన్నారు. కాగా తన ఫేవరెట్ హీరో కృష్ణ అని తెలిపారు. 'ఇప్పుడు నేనే ఒక స్టార్‌ను. నాకే ఫాన్స్ ఉంటారు'అని రేవంత్‌రెడ్డి చమత్కరించారు.

### రైతులను పట్టించుకోని బీజేపీ

బీజేపీ ఎప్పుడూ దేశం కోసం, రైతుల కోసం పనిచేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వాళ్లు ఇచ్చే నినాదాలకు, క్షేత్రస్థాయిలో చేసే పనికి చాలా తేడా ఉందని అన్నారు. ఈ తేడాను ప్రజలకు సవివరంగా తెలియచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.



కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతూ సుమారు 750 మంది రైతులు చనిపోతే.. ప్రధాని మోదీ ఒక్కసారైనా వారి గురించి తెలుసుకునేందుకు ప్రయత్నం చేశారా? అని ప్రశ్నించారు. బీజేపీ నిజ స్వరూపాన్ని ప్రజలకు చూపిస్తే.. వారే ఆ పార్టీని ఓడిస్తారని పేర్కొన్నారు. 11 ఏళ్లలో నరేంద్ర మోదీ ఒక్కసారి కాదు, మూడు సార్లు దేశ ప్రజలను మోసం చేశారని సీఎం విమర్శించారు. రాహుల్, రేవంత్ ట్యాక్స్ (ఆర్ఆర్ ట్యాక్స్) అని ఆరోపణలు చేస్తోన్న ప్రధాని నరేంద్ర మోదీ.. అందుకు ఒక్క ఆధారమైన చూపాలని సవాల్ విసిరారు. వచ్చే సంవత్సరం వైబ్రంట్ గుజరాత్‌కు కార్యక్రమానికి పోటీగా తెలంగాణ రైజింగ్ నినాదాన్ని కార్యరూపంలోకి తీసుకొస్తామని ప్రకటించారు. అదానీ విషయంలో రాహుల్‌గాంధీ బాటలోనే తానూ ఉన్నానని తెలిపారు.

### చట్టం తనపని తాను చేసుకుపోతుంది

సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ విషయంలో తన జోక్యమేదీ ఉండదని స్పష్టంచేశారు. శుక్రవారం పార్లమెంట్ ఆవరణలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మరణించారు. దీనిపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో నా ప్రమేయం కానీ, జోక్యం కానీ ఏముంటుంది? అంతా చట్టానికి లోబడే ఉంటుంది'అని అన్నారు. మీడియా ప్రతినిధిపై నటుడు మోహన్‌బాబు దాడి చేసిన ఘటనలో కోర్టు ఉత్తర్వుల మేరకు పోలీసులు నడుచుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర కేబినెట్ విస్తరణపై ప్రశ్నించగా.. అలాంటిదేమీ లేదంటూ మీడియాపై అసహనం వ్యక్తం చేశారు. తాను ఢిల్లీకి వచ్చిన ప్రతిసారీ కేబినెట్ విస్తరణ అంటూ కథనాలు రాస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## రైతులను పూజించే ప్రభుత్వం మాది

నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిని ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీకాంతారావు, ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డిలతో కలిసి విడుదల చేశారు. ఆ తర్వాత శ్రీరాంసాగర్ ప్రాజెక్టును మంత్రి సందర్శించారు. అనంతరం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో చింతలపాలెం వద్ద గ్రామీణ రహదారులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఉత్తమ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పదేళ్ల పాటు నీటిపారుదల శాఖను నిర్వీర్యం చేసిందన్నారు. తెలంగాణను తాకట్టు పెట్టి 1.81 లక్షల కోట్ల రుణాలు తీసుకుని కాళేశ్వరం పేరిట ప్రాజెక్టులను నిర్మించినా ఒరిగిందేమి లేదని విమర్శించారు.

### ఐదేళ్ల పాటు సన్నాలకు బోనస్..

రైతాంగానికి రానున్న ఐదేళ్ల పాటు కూడా సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ఉత్తమ్ ప్రకటించారు. నిన్న, మొన్న కట్టిన డ్యామ్‌లు కూలిపోయాయని, బీసీ (బెనిఫిట్ కాస్ట్ రేషియో) బాగుంటే ఏ ప్రాజెక్టు అయినా చేపడతామన్నారు. ఏ ప్రభుత్వం చేయనంతా ఏడాది కాలంలో తాము చేశామన్నారు. 10 నెలల్లో 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని.. రూ.4 వేల కోట్ల విలువ చేసే ప్రయాణాలు ఆర్టీసీ బస్సుల్లో మహిళలు చేశారని వివరించారు. త్వరలోనే కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని.. సన్న బియ్యం పంపిణీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభమైందని, ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కూడా మంజూరు చేస్తామన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో పూడికతీత చేపట్టి, నిల్వను పునరుద్ధరిస్తామని వెల్లడించారు. రూ.వందల కోట్లతో కృష్ణానదిపై కొత్త ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తామని, కృష్ణా జలాలను సద్వినియోగం చేసుకుంటామని చెప్పారు. ప్రాజెక్టుల కింద చివరి ఎకరా వరకు నీరు సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. హుజూర్‌నగర్‌ను రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఒక్క ఏడాదిలోనే కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో రూ.500 కోట్లతో గ్రామీణ రహదారులను నిర్మిస్తున్నామన్నారు.

## వెనకబడిన జిల్లాల గ్రాంట్ 1800 కోట్లు ఇవ్వండి

కలిసి.. తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని వెనకబడిన జిల్లాలకు ఇచ్చే గ్రాంట్ రూ.1800 కోట్లు పెండింగ్‌లో ఉందని, ఆ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని నిర్మలా సీతారామన్‌ను కోరారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్‌భవన్, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ తదితతర ఉమ్మడి సంస్థల నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.703.43 కోట్లు భరించిందని, అందులో ఆంధ్రప్రదేశ్ వాటా రూ.408.49 కోట్లను చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఆ డబ్బు చెల్లింపునకు ఏపీ సమ్మతించినా.. నేటికీ ఇవ్వలేదని, ఆ నిధులను వడ్డీతో సహా చెల్లించేలా ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య రుణాల పంపిణీలో తెలంగాణ నుంచి రూ.2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్షంగా ఆదేశాలిచ్చిందని రేవంత్ తెలిపారు. దీనిపై పునఃసమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను 2014-15లో కేంద్రం కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కేటాయించిందని తెలిపారు. పునర్విభజన చట్టంలోని జనాభా ప్రాతిపదికన ఆ మొత్తంలో ఏపీ నుంచి తెలంగాణకు రూ.495.20 కోట్లు సర్దుబాటు చేయాల్సి ఉందన్నారు. వాటిని ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

### కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని త్వరగా పూర్తి చేయండి

కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని త్వరగా పూర్తిచేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను సీఎం రేవంత్ కోరారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం స్వయంగా తాను లేఖ రాసిన విషయాన్ని గుర్తుచేశారు. వికారాబాద్-కృష్ణా స్టేషన్ మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలు మార్గం నిర్మించాలని కోరారు. దీనివల్ల దక్షిణ తెలంగాణలో వెనకబడిన ప్రాంతాలైన పరిగి, కొడంగల్, చిట్లపల్లె, టేకల్ కోడ్, రావులపల్లి, మాటూరు, దౌల్తాబాద్, దామరగిద్ద, నారాయణపేట్, మక్తల్ అభివృద్ధి చెందుతాయని చెప్పారు. కల్వకుర్తి-మాచర్ల మధ్య నూతన రైలు మార్గం నిర్మిస్తే సిమెంట్ పరిశ్రమలతోపాటు అటవీ ఉత్పత్తుల విక్రయానికి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ మార్గంతో సికింద్రాబాద్, గుంటూరు, డోన్‌ను అనుసంధానం చేయవచ్చని, తద్వారా శ్రీశైలం వెళ్లే భక్తుల ప్రయాణం సులభతరం అవుతుందని చెప్పారు. డోర్నకల్-మిర్యాలగూడ, డోర్నకల్-గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెండు రైలు మార్గాల్లో భూముల సేకరణ రైల్వే శాఖకు భారంగా మారుతుందని, ఆ మార్గాలను మార్చి డోర్నకల్ నుంచి వెన్నారం-మన్నెగూడెం-అబ్బాయిపాలెం-మరిపెడ మీదుగా మోతె వరకు వేస్తే.. 19 కి.మీ. దూరం కూడా తగ్గుతుందన్నారు.

## మోహన్‌బాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ
### జర్నలిస్టుపై దాడి కేసులో ముందస్తు బెయిల్‌కు నో

హైదరాబాద్, డిసెంబరు 13 : జర్నలిస్టుపై దాడి కేసులో సినీనటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయనకు ముందస్తు బెయిలు ఇవ్వడానికి న్యాయస్థానం నిరాకరించింది. మోహన్‌బాబుకు, ఆయన కుమారుడు మంచు మనోజ్‌కు ఏర్పడిన కుటుంబ వివాదాన్ని కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుపై మోహన్‌బాబు దాడి చేశారు. ఈ వ్యవహారంపై పోలీసులు నమోదు చేసిన హత్యాయత్నం కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. మోహన్‌బాబు తరఫు న్యాయవాది వాదిస్తూ.. మనోజ్‌తోపాటు కొంతమంది అసాంఘిక శక్తులు మోహన్‌బాబు ఇంటి ప్రాంగణంలోకి దూసుకొచ్చారన్నారు. వారు జర్నలిస్టులని తెలియదని, ఇంట్లోకి దూసుకొచ్చిన వారిని అడ్డుకునే ప్రయత్నంలో ఘర్షణ జరిగిందని పేర్కొన్నారు. అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. పోలీసుల తరఫు న్యాయవాది వాదిస్తూ.. మంచు మనోజ్ ఆహ్వానం మేరకు జర్నలిస్టులు అక్కడికి వచ్చారన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. ముందస్తు బెయిలు ఇచ్చేందుకు నిరాకరించింది.

## రేవంత్‌ను ఎందుకు అరెస్ట్ చేయరు?: హరీష్‌రావు

హైదరాబాద్: అల్లు అర్జున్ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. అసలు ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చిందెవరు?. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు? అంటూ ప్రశ్నలు గుప్పించారు. సినిమా కోసం వెళ్లి తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. దీనికి అసలు కారకులు రాష్ట్ర పాలకులే. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే అని హరీష్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్‌ని ఎందుకు అరెస్టులు చేయరు?. రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నా అని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే కారకుడైన రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయరు?. అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలి" అని హరీష్‌రావు పేర్కొన్నారు. "ఏడాది పాలనలో రైతులను బలిగొన్నందుకు ఎవరిని అరెస్టు చేయాలి?. ఫుడ్ పాయిజన్లతో 49 మంది విద్యార్థులు చనిపోయారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి. ఫార్మా సిటీ పేరుతో లగచర్ల గిరిజన బతుకులను ఛిద్రం చేశారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి?. చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలి. చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదు" అని హరీష్‌రావు వ్యాఖ్యానించారు.

## ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్‌కు త్వరలో నోటీసులు!

హైదరాబాద్: ఫార్ములా-ఈ రేస్ కోసం విదేశీ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.46 కోట్లు బదలాయించారన్న కేసు దర్యాప్తులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు త్వరలో నోటీసులు జారీ చేయనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇందుకోసం గవర్నర్ నుంచి అనుమతి లభించినట్లు సమాచారం. ఈ కేసులో ఇప్పటికే విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్‌పై కేసు నమోదుకు ప్రభుత్వం అనుమతివ్వడం తెలిసిందే. హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ%-%రేస్ కోసం విదేశీ సంస్థకు హెచ్‌ఎండీఏ నుంచి బోర్డు అనుమతి లేకుండానే రూ.46 కోట్లను విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించడం నిబంధనలకు విరుద్ధమని ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో పురపాలక శాఖ ఈ అంశంలో ఏసీబీ దర్యాప్తు చేయించాలని ప్రభుత్వానికి లేఖ రాయడం, దానిని ఏసీబీకి అప్పగించడం తెలిసిందే. నాడు కేటీఆర్ ఆదేశాల మేరకే తాను ఆ నిధులు చెల్లించానని అప్పుడు హెచ్ ఎండీఏ కమిషనర్‌గా ఉన్న అర్వింద్‌కుమార్ ప్రభుత్వానికి ఇదివరకే స్పష్టం చేశారు. కేటీ ఆంపై కేసు నమోదు చేసి, విచారణ చేయాలంటే గవర్నర్ అనుమతి తప్పనిసరి కావ డంతో గత నెలలో ప్రభుత్వం అనుమతి కోరింది. దీనిపై న్యాయ సలహా తీసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ.. కేసు నమోదుచేసి విచారణ జరిపేందుకు అనుమతిచ్చినట్లు తెలిసింది.

## 2030 నాటికి 20 గిగావాట్ల
### హరిత విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం: భట్టి విక్రమార్క

హైదరాబాద్, డిసెంబరు 13 : రాష్ట్రంలో 2030 నాటికి 20 గిగావాట్ల హరిత విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ నెల 14వ తేదీ నుంచి 20 దాకా జరిగే జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీజీరెడ్‌కో) రూపొందించిన 2025 సంవత్సరం ఇంధన పొదుపు క్యాలెండర్‌ను ఆయన శుక్రవారం ప్రజాభవన్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. 2030 నాటికి 20 గిగావాట్లు, 2035 నాటికి 40 గిగావాట్ల హరిత విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఏడాది కాలంగా రెడ్‌కో అమలు చేసిన కార్యక్రమాలను ఆ సంస్థ సీఎండీ వి.అనిల వివరించారు. చల్లని పైకప్పు(కూల్ రూఫ్ పాలసీ) విధానాన్ని దేశంలో అమలు చేస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణయేనని గుర్తుచేశారు.

# మతం మారిన కుటుంబాలను ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు రద్దు చేయాలి

## భారతీయ జనతా పార్టీ రాయికల్ శాఖ డిమాండ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 13 : భారతీయ జనతా పార్టీ రాయికల్ శాఖ ఆధ్వర్యంలో రాయికల్ మండలంలో వివిధ గ్రామాలలో ఎస్సీ ఎస్టీలు మతం మార్చుకొని మరల ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్లు పొందుతున్న కుటుంబాలను వెంటనే ఎంక్వయిరీ చేసి అట్టి మతం మారిన కుటుంబాలను ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు తొలగించాలని శుక్రవారం రోజున భారతీయ జనతా పార్టీ రాయికల్ శాఖ డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా రాయికల్ మండలంలోని గిరిజన గ్రామమైన జగన్నాథ్ పూర్ గ్రామంలో నూటికి 50 శాతం గిరిజన ప్రజలు మతం మార్చుకున్నట్టు వచ్చిన మాకు సమాచారం తాసిల్దార్ కి వివరించడం జరిగింది. మొన్న రాష్ట్ర ప్రభుత్వం కులగనన పేరిట చేసిన సర్వేలు మతం మార్చుకున్న ఎస్సీ, ఎస్టీల వివరాలు తప్పుగా నమోదు చేశారని, వెంటనే వాటిని పరిశీలించి నిజమైన దళిత గిరిజనులకి రిజర్వేషన్ల ఫలాలు చెందాలని కోరడం జరిగింది. గిరిజన గ్రామమైన జగన్నాథుపూర్ లో రెండు చర్చిలు అక్రమ కట్టడాలుగా నిర్మాణం చేయడం జరిగిందని, వాటిని తొలగించాలని తాసిల్దార్ కి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల మహేష్,



సింగిల్ విండో చైర్మన్ ముత్యం రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కుంబోజి రవి, కిసాన్ మోర్చ నాయకులు మల్లారెడ్డి, సాయిరాజ్, ఐటీ సెల్ కన్వీనర్ లు మోత్కూరు శ్రీనివాస్, కిషోర్, సీనియర్ నాయకులు అశోక్ జీ, మచ్చ నారాయణ, ఆశన్న, భూమేశ్, శంకరయ్య, ఎల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆహార భద్రత పై ప్రత్యేక దృష్టి సారించాలి

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి డిసెంబర్ 13 వార్త మిర్రర్ ప్రతినిధి:-విద్యార్థుల ఆహార భద్రతపై అధికారులు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలని, భోజన నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఫుడ్ కమిషన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, రంగినేని శారద, ఎం భారతి, బి జ్యోతి నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలంలోని గుడిగండ్ల, జక్లేర్, మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలలలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అలాగే వంటగది, వంటకు నియోగించే బియ్యంతో పాటు నిత్యవసర సరుకులైన ఉప్పు, పప్పు, నూనె, అల్లం, పసుపు ను పరిశీలించారు. నిత్యావసర సరుకులు నాణ్యమైనవి ఉండాలని వంట ఏజెన్సీ నిర్వహకులకు సూచించారు. గుడిగండ్ల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసిన కమిషన్ బృందం కూరగాయలు( కర్రీ) ఇంకాస్త మెరుగ్గా, రుచికరంగా ఉండాలని సూచించారు. కోడి గుడ్లను ఉడికించిన అరగంట లోపు విద్యార్థులకు ఇవ్వాలన్నారు. కూరగాయలు, పప్పులో పోపు గింజలు ఉండేలా చూడాలన్నారు. వంటకు వినియోగించే నీటిని పరిశీలించి, నీళ్ల ట్యాంకును క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలన్నారు. పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అని విద్యార్థులను వారు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు చేయాలని తెలిపారు.... ఆ పాఠశాలలో వంటగదిని చూసి వంటకు ఉపయోగిస్తున్న ఫామ్ ఆయిల్ కు బదులు బ్రాండ్ కలిగిన నూనె ను వినియోగించాలని, అల్లం సరిగ్గా లేదని వెంటనే మార్చాలని చెప్పారు. ఎన్ని సంవత్సరాల నుంచి పాఠశాలలో వంట చేస్తున్నారని ఏజెన్సీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.తమకు మధ్యాహ్న భోజనం లో గిట్టుబాటు కావడం లేదని కమిషన్ బృందం సభ్యులకు వంట ఏజెన్సీ నిర్వాహకులు చెప్పడంతో గిట్టు బాటు కాకపోతే ఏజెన్సీ నుంచి తప్పుకోవాలని సభ్యులు సున్నితంగా హెచ్చరించారు.పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు విద్యార్థులను కూర్చోబెట్టి పోపు గింజల వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించాలని సూచించారు. మెస్ కమిటీ పిల్లల కంటే ముందు ఉపాధ్యాయులే భోజనాన్ని కృషి చూడాలని, అంతా బాగుందని ధ్రువీకరించిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని బృందం సభ్యులు ఆదేశించారు. నారాయణపేటలో ఇటీవల అన్నంలో పురుగులు వస్తే ఆ అన్నం ను పారబోసి మళ్లీ తాజాగా వంట చేసి వడ్డించిన విషయాన్ని ఈ సందర్భంగా కమిషన్ బృందం గుర్తు చేశారు. పాఠశాలలో తప్పనిసరిగా కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే, భోజనం బాగా లేకపోతే కాగితంలో రాసి ఫిర్యాదుల పెట్టెలో వేస్తారని, నేరుగా ఉపాధ్యాయులకు తమ సమస్యలను తెలిపేందుకు విద్యార్థులు భయ పడే ఆస్కారం ఉందన్నారు. కంప్లీట్ బాక్స్ లో వచ్చిన ఫిర్యాదులను పాఠశాల హెచ్ఎం చూడవద్దని, ఎంఈఓ, ఆ పై స్థాయి అధికారులు చూస్తారని వారు తెలిపారు. అనంతరం బృందం సభ్యులు మక్తల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ వంటకు తెచ్చిన కూరగాయలను పరిశీలించారు.సగం కోసి పెట్టిన కాయగూరలను వంటకు వినియోగించ రాదని చెప్పారు.గురుకుల పాఠశాలలో శుక్రవారం మెనూ ప్రకారం గుడ్డు వడ్డించాలని కానీ గుడ్లు ఎందుకు ఇవ్వడంలేదని ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు. పాఠశాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కు చెప్పారు. తర్వాత ఎల్లమ్మ కుంట లోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో గర్భిణీలకు ఆహారాన్ని ఇంటికి పంపించవద్దని, తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో నే గర్భిణీలు భోజనం చేసి వెళ్లేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు.

# ఓయూలో ముగిసిన అసోసియేషన్ ఆఫ్ ఎక్సప్లోరేషన్ జియో ఫిసిస్ట్ స్వర్ణోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 13... అసోసియేషన్ ఆఫ్ ఎక్సప్లోరేషన్ జియోఫిసిస్ట్ స్వర్ణోత్సవాలు మరియు 46వ వార్షిక సదస్సు, సెమినార్, ఎగ్జిబిషన్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగాయి. కీలకమైన ఖనిజాలు, లోహాల పై జియో ఎక్సోప్లోరేషన్ అనే అంశం పై రెండు రోజుల సెమినారు నిర్వహించారు. ఈ సదస్సును భూగోళ అన్వేషణ శాస్త్రవేత్తల సంఘం, ఉస్మానియా విశ్వవిద్యాలయం జియోఫిజిక్స్ విభాగంతో కలిసి నిర్వహించింది. సదస్సు ముగింపు కార్యక్రమానికి ప్రొఫెసర్ బి. వీరయ్య, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, జియో ఫిజిక్స్ విభాగాధ్యక్షులు హాజరయ్యారు. ఉస్మానియా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి నరేశ్ రెడ్డికి, సమావేశానికి అతిథులుగా వచ్చిన ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొపెసర్ జి. ప్రభాకర్, షిజయ్ ప్రాజెక్ట్స్ సీఈవో కృష్ణకార్ గారికి, అసోసియేషన్ సెక్రటరి బి నర్సింహరావు కి ఆయన స్వాగతం పలికారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జి. నరేశ్ రెడ్డి సదస్సు నిర్వహాకులకు అభినందనలు తెలియజేశారు.. విద్యార్థులు, పరిశోధకుల్లో జిజ్ఞాసను పెంచటానికి ఇవి ఉపయోగపడతాయని కొనియాడారు. శాస్త్రవేత్తలతో మిలితం అవ్వటానికి అవకాశాన్ని ఏర్పరచటానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం అన్నిరకాలు సహకరిస్తుందన్నారు. విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తించి, జ్ఞానాన్ని పెంచటానికి ఇలాంటివి అవసరమని చెప్పారు.1974 లో ఏర్పడిన ఈ అసోసియేషన్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని ప్రొఫెసర్ బి. వీరయ్య కొనియాడారు. కోవిడ్ 19 లో కొన్ని సమస్యలు ఎదుర్కొన్నప్పటికి ఆ తర్వాత అసోసియేషన్ వాటన్నింటిని అధిగమించిందని గుర్తు చేశారు. శాస్త్రవేత్తలు, విద్యార్థులు క్రీయాశీలంగా పాల్గొని ఈ సదస్సు విజయవంతమవటానికి కారణమయ్యారని చెప్పారు. ఖనిజాల అన్వేషణకు సంబంధించన అంశాల్లో ఈ సెమినార్ ఎంతో గుర్తుండిపోతుందన్నారు. ఈ సదస్సులో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్




చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ, సీ బాబు, అసిస్టెంట్ సెక్రెటరీపి ఓతతగజో, డాక్టర్ ఎమ్ న్ చారీ, డాక్టర్ జి ఉదయ లక్ష్మీ, డాక్టర్ ఎస్ మంజుల, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ డి విద్య సాగర చారీ, డాక్టర్ జి శ్రీ రాములు, డాక్టర్ లింగ స్వామి జోగు పాల్గొన్నారు. మిగతి భౌగోళిక సంబంధిత సంస్థల నుంచి ప్రముఖ వ్యక్తులు, విదేశీ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బి. వీరయ్య అసోసియేషన్ ఆఫ్ ఎక్స్ ప్లోరేషన్ జియోఫిసిస్ట్ , వైస్ ప్రెసిడెంట్ విభాగాధ్యక్షులు, జియోఫిజిక్స్ విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో నర్సుల డ్యాన్స్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 13 : డ్యూటీ టైంలో రోగులను గాలికి వదిలేసి ప్రభుత్వ ఆసుపత్రిలోని కొందరు నర్సులు చిందులు వేశారు. ఏకంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓ గదిలో ఎక్కువ సౌండ్ పెట్టి డ్యాన్స్ ప్రోగాం మొదలు పెట్టారు. పేషంట్స్ ఉన్న వార్డుల మధ్యలో గల రూమ్ నుంచి డిస్టబెన్స్ రావడంతో రోగుల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆస్పత్రి ఆర్ఎంఓ సుమన్ కు ఫిర్యాదు చేశారు. ఘటనపై ఆరా తీసేందుకు వెళ్లిన మీడియా సిబ్బంది ఆర్ఎంఓ సుమన్ ను వివరణ కోరగా ముందస్తు క్రిస్మస్ వేడుకలలో భాగంగా డ్యాన్స్ ప్రాక్టీస్ చేసేందుకు తానే పర్మిషన్ ఇచ్చినట్లు తెలిపారు. రోగులు ఎక్కువ సంఖ్యలో లేకపోవడంతో ఖాళీగా ఉన్నారనే అనుమతి ఇచ్చినట్లు నర్సులకు వత్తాసు పలికారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సమయంలో కూడా పూజలు చేశామని, అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు అంటూ విషయాన్ని పెద్దది చేయొద్దని మాట్లాడారు. డ్యూటీ టైం లో ఆస్పత్రి ఆవరణలో ఇలాంటివి చేయకూడదంటూనే డ్యాన్స్ ప్రాక్టీస్ కు తానే అనుమతులు ఇచ్చానని చెప్పడం గమనార్హం. ఈ ఘటనపై వీహెచ్పీ నాయకులు ఆస్పత్రి సూపరింటెండెంట్ రాములుకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి వెంటనే ఆసుపత్రికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. డ్యూటీ టైంలో డ్యాన్సులు చేసిన వారిపై ఎంక్వయిరీల పేరుతో కాలయాపన చేయకుండా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు.



పేషంట్లను పట్టించుకోకుండా డ్యూటీ టైం లో అది కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యాన్సులు చేయడం ఏంటని, అనుమతులు ఇచ్చిన వారితోపాటు డ్యాన్సులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పెషేంట్ల బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

## గుకేశ్ విజయం చరిత్రాత్మకం దేశాన్ని గర్వపడేలా చేశారు

### విద్యావేత్త స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్




రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : ప్రపంచ చెస్ ఛాంపియన్ గా నిలిచిన దోమ్మరాజు గుకేశ ను అభినందిస్తూ ఆయన విజయం చరిత్రత్మకం, ఆదర్శవంతమని కొనియాడారు అసాధారణ ప్రతిభ, కృషి సంకల్పానికి ఈ ఫలితమే నిదర్శనమని అన్నారు గుకేశ్ దేశాన్ని గర్వపడేలా చేశారని కొనియాడారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



## పాక పెద్ద జంగయ్య మృతదేహానికి నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన కీ.శే పాక పెద్ద జంగయ్య గురువారం మరణించడంతో, ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, పాక జంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, రాచకొండ రవీంద్ర చారి,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి ని సన్మానం చేసిన గణం నర్సింహ్మా కురుమ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులు, కవులు- కళాకారులను గుర్తించ బడిన శుభ సందర్భంలో గణం నర్సింహ్మా కురుమ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ను జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి, శాలువాతో సన్మానం చేసి, బొకే అందచేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు మరియు ధన్యవాదములు తెలియజేశారు. ఈరోజు ఫ్యూచర్ సిటీలో 300 గజాలు ఇంటి స్థలం తో పాటు కోటి రూపాయల నగదు తామ్ర పత్రము అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షం వ్యక్తం చేశారు.



## మెప్మా ఆర్పీల అరెస్ట్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 13 : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్పీల సంక్షేమ సంఘం పిలుపుమేరకు హైదరాబాద్ మెప్మా కార్యాలయంలో దీక్షకు పిలుపునివ్వగా, హైదరాబాద్ కు వెళ్లిన రాయికల్ మెప్మా ఆర్పి లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మెప్మా ఆర్పీలు మాట్లాడుతూ ...ఏడు నెలల నుండి జీతాలు రావడంలేదని, జీతాలు తక్షణమే విడుదల చేయాలని,అధికారుల ఒత్తిడి, వెట్టిచాకిరీలను అరికట్టాలని, ప్రభుత్వపరంగా నిధులు కేటాయించి గౌరవ వేతనాలు ఇచ్చి, పిఆర్సి అమలు చేయాలని, ఆర్పీలకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన డ్రెస్ కోడ్ అమలు చేయాలని, ఆర్పీలు మరణిస్తే వాళ్ళ కుటుంబానికి 10 లక్షల బీమా ఇవ్వాలని, 20వేల రూపాయల గౌరవ వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. నిత్యం మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ, వారిలో ఆర్థిక పురోగతి సాధించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని, అలాగే ప్రభుత్వం నిర్వహించే అన్ని రకాల సర్వేలలో సమగ్రమైన పూర్తి సమాచారాన్ని అందిస్తున్నామని, ప్రభుత్వ కార్యక్రమాలకి మహిళలను సమీకరించడంలో, ప్రభుత్వ పథకాలకు అర్హులకు అందించడంలో గణనీయమైన బాధ్యతలను మోస్తున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం మా శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు అనిత, రమ్య, జయసుధ, సుమలత, భాగ్య, అనూష, జ్యోత్స్న, రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి!

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





కల్వకుర్తి డిసెంబర్ 13 వార్త మిర్రర్ ప్రతినిధి:- పేరేంటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి అండగా ఉందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించి కళ్యాణ్ లక్ష్మి చెక్కుల వితరణ చేశారు. అదేవిధంగా రైతులకు వ్యవసాయాన్ని కి ఉపయోగపడే పైపులు నల్లాలు (స్ప్రింక్లర్) పైపులు181 యూనిట్లు రాయితీ పై రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు కార్యకర్తలు రైతులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వే పనులు పకడ్బందీగా నిర్వహించాలి: శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్





శంకర్‌పల్లి డిసెంబర్ 13:(వార్త మిర్రర్) : ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన అప్లికేషన్స్ లలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు అప్లై చేసుకున్న 3944 అర్హులను గుర్తించి మొబైల్ యాప్ ద్వారా ఎంట్రీ చేసుకోవాలని వార్డు ఆఫీసర్లకు, బిల్ కలెక్టర్లకు, మున్సిపల్ సిబ్బందికి కమిషనర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సమాచారం కొరకు మున్సిపల్ కార్యాలయ వార్డ్ ఆఫీసర్ వీరకుమార్, బిల్ కలెక్టర్ సోహెల్ లను సంప్రదించాలన్నారు. పట్టణ ప్రజలు సంబంధిత అధికారులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.





## ప్రభుత్వ ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను సందర్శించిన శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్

శంకర్‌పల్లి డిసెంబర్ 13:(వార్త మిర్రర్) : మున్సిపల్ పరిధి ప్రభుత్వ ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను శుక్రవారం శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సందర్శించారు. కమిషనర్ హాస్టల్ పరిసరాలను వంటగది, భోజనశాల, మరుగుదొడ్లు, ఆటస్థలాన్ని పరిశీలించారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం విషయంలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించి రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో రాణించాలని విద్యార్థులకు కమిషనర్ సూచించారు కమిషనర్ వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.





## క్రీడలను ప్రోత్సహించేందుకె సీఎం కప్

మిర్యాలగూడ, డిసెంబర్ 13:- (వార్త మిర్రర్) : తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ క్రీడా ఉత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండల స్థాయి కబడ్డీ,ఖో ఖో క్రీడలలో పురుష మహిళలకు వాలీబాల్ , అథ్లెటిక్స్ బాలుర బాలికల జట్ల ఎంపిక పోటీలు సెవెంత్ డే పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉదయం కె ,తిరుమల స్వామి ఎంపీడీవో, సిహెచ్, వెంకటమ్మ ఎంఈఓ, కృష్ణయ్య ఎస్సై, కే రవీందర్ క్రీడలను ప్రారంభిస్తూ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ లోని క్రీడాకారులు ప్రతి పల్లె నుంచి ప్రపంచ స్థాయిలో విజేతలుగా నిలువాలని సీఎం కప్ క్రీడలను గ్రామ, మండల, జిల్లా రాష్ట్రస్థాయిలో క్రీడలు నిర్వహిస్తున్నారని అన్నారు. క్రీడాకారులు క్రీడలలో మెలకువ చూపి జిల్లా స్థాయిలో క్రీడల్లో మండలానికి పేరు తీసుకురావాలని అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కే, హేనరీ పీటర్సన్ , టి సంగీత ఎంపీ ఓ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుండి ప్రపంచస్థాయిలో గుర్తింపుకు క్రీడలు సహకరిస్తాం: మేయర్



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. డిసెంబర్ 13 : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మున్సిపల్ గ్రౌండ్ లో జరిగిన సీఎం కప్ కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న లిటిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో నైపుణ్యం ఉన్న విద్యార్థులను తయారు చేసే దిశగా ఈ యొక్క కార్యక్రమాన్ని సీఎం చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయిలో మనకు గుర్తింపు లభించేందుకు క్రీడలు సహకరిస్తాయని అన్నారు. మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా కూడా విద్యార్థిని, విద్యార్థులు దృఢంగా ఉంటారని క్రీడల పోటీల ద్వారా ప్రతిభను వెలికి తీసి వారికి శిక్షణ తీసుకొని రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి.సరస్వతి, ఎంఈవో కృష్ణయ్య, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, నాయకులు మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, కందాడి శ్రీరామ్ రెడ్డి, గట్టు బాలక్రిష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు రవికాంత్ రెడ్డి, క్యారగారి శ్రీధర్, కుమార్, వెంకటేష్, నర్సింగ్, శ్రీశైలం ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మార్కండేశ్వర దేవస్థానం జాతర కరపత్రం ఆవిష్కరణ ::: దేవస్థానం కార్యవర్గం

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 13:( వార్త మిర్రర్ ) నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవాలయం నందు ఫిబ్రవరి 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు 26 వ వార్షికోత్సవం జాతర నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన జాతర కరపత్రంని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య, మిర్యాల రాజారత్నం, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేశం, కోశాధికారి ఏలే నరసింహ, సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్, కార్యవర్గసభ్యులు మేకని యాదగిరి, గంజిరాములు,మేకని రామకృష్ణ సురేపల్లి రాములు,సింగం భాస్కర్ ఆలయ పూజారి దోర్నాల విట్టల్ తదితరులు పాల్గొన్నారు.





## మహోన్నత శిఖరం కేసీఆర్

### జన్మదినోత్సవం సందర్బంగా మాజీ సీఎం కెసిఆర్ ని కలిసిన రాష్ట్ర విద్యార్థి ఉద్యమకారులు: డా. నలమాస శ్రీకాంత్ గౌడ్

శంకర్‌పల్లి డిసెంబర్ 13:(వార్త మిర్రర్) : తెలంగాణ రాష్ట్ర స్వప్నన్ని సాకారం చేసి, పదేండ్లు రాష్టాన్ని ప్రగతి పదం లో నడిపించిన ధీశాలి, బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ ని ఎర్రవెల్లిలోని వారి నివాసంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు, విద్యార్థి ఉద్యమన్ని నడిపించిన ఉద్యమకారులు డా. నలమాస శ్రీకాంత్ గౌడ్, తన జన్మదినోత్సవం సందర్బంగా కెసిఆర్ ని కలిసి ఆశీస్సులు తీసుకొన్నారు. ఈ సందర్బంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పదేళ్ల ప్రగతిని పది నెలల్లో వెనక్కి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం చేస్తున్న తీరుని కెసిఆర్ అభినందిచరాని, ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయం ఏది చేసిన మీరు స్పందించే తీరు యువతకి ఆదర్శం కావాలని పార్టీ తరపున అన్ని వేళల కాపాడుకుంటాం అని కెసిఆర్ భుజం తట్టారని, వారిచ్చిన దైర్యం తో ఈ ప్రజా వ్యతిరేక పాలనను ప్రళద్రోలే వరకు అలుపెరగని పోరాటం చేస్తానని తెలియజేశారు.



## విద్యార్థుల ఆత్మహత్యలు నివారించడానికి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

సంస్థాన్ నారాయణపూర్, డిసెంబర్ 13( వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించటం కోసం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ప్రిన్సిపల్ బి. మాతేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మెడికల్ ఆఫీసర్ డా. ప్రీతి స్వరూప్, హెచ్. ఈ. ఒ. ఇస్తారి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా దృడంగా ఉండాలి. మీరు పదే పదే వత్తిడికి గురి కావద్దు మీకు ఉన్న మానసిక సమస్యల నివారణకు టోల్ ఫ్రీ నెంబర్ 14416 ద్వారా నివృత్తి చేసుకొని జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకొని ముందుకు నడవాలని కోరారు. స్టూడెంట్ కౌన్సిలర్స్ మంగ్య నాయక్ , మాదవి, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు ఉప్పల ముత్యాలు, కాలేజ్ స్టాఫ్, ఆశ వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవ్ టీజింగ్‌కు పాల్పడేవారిపై చట్టరీత్యా చర్యలు ::: డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ డిసెంబర్ 13:- (వార్త మిర్రర్) : మిర్యాలగూడ సబ్-డివిజన్ డిఎస్పి పర్యవేక్షణలో మిర్యాలగూడ షీ టీం ఆధ్వర్యంలో, షీ టీం సిబ్బంది, వన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో సంయుక్తంగా మిర్యాలగూడ పట్టణంలో ఉన్నఅన్ని జూనియర్ కాలేజీలు, హై స్కూల్స్ లో శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.తనిఖీలు ప్రధానంగా కాలేజీలు, స్కూల్లకి వెళ్ళే ఆడపిల్లలపై కొంతమంది వ్యక్తులు అనుచిత ప్రవర్తనలు(ఈవ్ టీజింగ్) చేస్తున్నారని అనుమానంతో నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా 10 మంది అనుమానితులని పట్టుకొని వారికి కౌన్సేలింగ్ నిర్వహించారు. కౌన్సేలింగ్ లో డిఎస్పి మాట్లాడుతూ ప్రతిరోజు కాలేజీలు, స్కూల్స్ లలో షీ టీం సిబ్బంది సివిల్ డ్రెస్ లో తనిఖీలు నిర్వహిస్తూ విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా ఇబ్బంది కలిగించే చర్యలు చేపట్టినట్టయితే వారిపై చట్టరీత్యా చర్య తీసుకోని తగిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# బాలికలకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే బిఎల్ఆర్







మిర్యాలగూడ, డిసెంబర్ 13:- (వార్త మిర్రర్) : మిర్యాలగూడ మండలం అలగడప గ్రామంలో 3.25 కోట్లతో నూతనంగా మంజూరు అయినా కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల నూతన భవన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద, మధ్యతరగతి బాలికలకు మెరుగైన ఉన్నత విద్యలను అందించాలని లక్ష్యంతో ఇంటర్మీడియట్ కళాశాల భవన నిర్మాణం చేయడం జరుగుతుంది అని అన్నారు.ప్రభుత్వం పేద మధ్యతరగతి, విద్యార్థులకు మెరుగైన వసతులతో కూడిన విద్యను అందించేందుకు కస్తూర్బా,మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో 40 శాతం డైట్,కాస్మొటిక్ చార్జీలను పెంచి వారికి అండగా ఉందని అన్నారు.ఆడబిడ్డ చదువు కేవలం ఒక ఇంటికి మాత్రమే కాదు, మొత్తం సమాజాన్ని ప్రభావితం చేస్తుంది అని అన్నారు.కావున బాలికలు అందరూ మంచిగా చదువుకొని విద్యలో రాణించాలని మీకు ఎలాంటి అవసరాలు ఉన్నా నేను అండగా ఉంటా అని అన్నారు. కళాశాల భవనాన్ని త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం వరకు ఇంటర్మీడియట్ క్లాసులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిబాబు, ఎంఈఓ బాలు నాయక్ కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# ప్రభుత్వభూమిని ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవు

### సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

### ఆక్రమణకు గురైన ఎకరం 18 గంటల భూమి స్వాధీనం







మిర్యాలగూడ డిసెంబర్ 13:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణ శివారు తాల్లగడ్డలో ఆక్రమణకు గురైన సీలింగ్ భూమిని రెవిన్యూ అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు మధ్య సుమారు ఒక ఎకరం 18 గుంటల భూమిని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ సీలింగ్ భూమి అంటూ బోర్డు పెట్టారు. ఎవరైనా కొన్న, అమ్మిన చట్టరీత్య శిక్షార్హులని పేర్కొన్నారు. సీలింగ్ భూమి యదేచ్ఛగా క్రయ విక్రయాలు జోరుగా జరుగుతున్నాయని ఫిర్యాదులు అందడంతో సబ్ కలెక్టర్ అమిత్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ వెంకటాచారి, సర్వేయర్ ఎండీ. ఖదీర్, ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణలు సర్వే నిర్వహించి ఒక ఎకరం 18 గుంటలున్నట్టు నిర్ధారించారు. దీంతో మూడు చోట్ల పోలీసు బందోబస్తు మధ్య ప్రభుత్వ సీలింగ్ భూమి అంటూ బోర్డులను పెట్టారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ 1978 సీలింగ్ యాక్టు వచ్చిన అనంతరం సర్వే నంబర్ 60, 61లో సుమారు 12ఎకరాల 14 గుంటలున్న సీలింగ్ భూమిని సుమారు15 మంది బలహీనవర్గాల వారికి పట్టలివ్వడం జరిగిందన్నారు. క్రమేణా కొంత మంది అమ్ముకోవడం, ఆక్రమణలకు పాల్పడడం జరిగింది. వాస్తవంగా సీలింగ్ భూమి అమ్మడం, కొనడం చట్ట ప్రకారం నేరమన్నారు. ఎన్నో చేతులు మారాయి. చివరకు మిగిలిన ఈ భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇక నుండి ప్రభుత్వ భూములు ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఉక్కు పాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించకుండా పోలీసులు నిఘా పెట్టాలని ఆదేశించారు.

# ప్రతిభ కలిగిన క్రీడాకారులు పల్లె నుంచి ప్రపంచ స్థాయికి ఎదగాలన్నదే సీఎం కప్ లక్ష్యం

### ::: ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, డిసెంబర్ 13:- (వార్త మిర్రర్ ప్రతినిధి) : తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని పల్లె నుంచి ప్రపంచ స్థాయి విజయేతులుగా ఎదగాలానే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే సీఎం కప్ క్రీడోత్సవాలలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అర్బన్ స్థాయి క్రీడోత్సవాలను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి క్రీడలను ప్రారంభించారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసు కొని, కబడ్డీ వాలీబాల్ క్రీడాకారులతో కలిసి ఆడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని ప్రతిభ కలిగిన క్రీడాకారులు కేవలం పల్లెలలో పరిమతమై పోకుండా ప్రపంచ స్థాయికి ఎదగాలి అనే లక్ష్యంతో ఈ క్రీడోత్సావాలను నిర్వహిస్తున్నారు అని అన్నారు. క్రీడలలో పాల్గొనడం వల్ల విద్యార్థులలో యువకులలో శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా బలంగా తయారు చేస్తుందని అన్నారు. క్రీడల వలన ఆరోగ్యంగా కూడా ఉండవచ్చని ప్రతిఒక్కరి క్రీడల్లో ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ రవి నాయక్, మండల విద్యాధికారి బాలు నాయక్, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కాంత్ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరత్నం, శ్రీనివాస్ రెడ్డి , ఎన్ జోజి, సైదులు, వెంకటయ్య, వినోద తదితరులు పాల్గొన్నారు.










## ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయించుకోవాలి

### ::: కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్ యాదవ్

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 13:(వార్తమిర్రర్) : నారాయణపూర్ మండల కేంద్రంలోని మహ్మదాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తుల వెరిఫికేషన్ చేస్తున్న పంచాయతీ కార్యదర్శి అమరేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహ్మదాబాద్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ముత్యాల విజయ్ కుమార్ మునగాల గోవర్ధన్ మరియు గ్రామ ప్రజలు శ్రీకాంత్ మల్లేష్ ,శ్రీశైలం, రాజు రాములు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో నందీశ్వరునికి ప్రత్యేక పూజలు



శంకర్‌పల్లి డిసెంబర్ 13:(వార్త మిర్రర్) : శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మార్గశిర మాసం త్రయోదశిని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి నందీశ్వరునికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి, కమిటీ సభ్యులు ఉన్నారు.

## ఉమెన్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ తెలంగాణ డైరెక్టర్ గా నాగమణి మునిగాల



సికింద్రాబాద్,వార్తా మిర్రర్ డిసెంబర్ 13 : ఉమెన్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ తెలంగాణ డైరెక్టర్గా నాగమణి మునిగాల నియమితులయ్యారు.మహిళలపై జరుగుతున్న అఘా యిత్యాలకు వ్యతిరేఖంగా పని చేస్తున్న ఉమెన్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ తెలంగాణ డైరెక్టర్ గా నాగమణి మునిగాల నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం తార్నాక లోని సంస్థ కార్యాలయంలో డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన నాగమణి మాట్లాడుతూ రోజు రోజుకు సమాజంలో చిన్నపిల్లలపై, మహిళలపై అఘాయత్యాలు పెరిగిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడమే ఉమెన్స్ సెఫ్టీ ఆర్గనైజేషన్ ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. అందుకే లైగింక వేధింపులపై విద్యార్థులను అప్రమత్తం చేయడం, వేధింపుల నుంచి వర్కింగ్ ఉమెన్స్, కాలేజి విద్యార్థులను కాపాడటం, వేధింపుల తాలలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారికి తాము అండగా నిలుస్తామన్నారు. ఎలాంటి సమస్యలున్నా బాదితులు తమన సంప్రదించాలనీ ఉచితంగానే తాము సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వయిజర్,న్యాయవాది బి.వి.రావు, జనరల్ సెక్రటరీ ఎం.జి. కృష్ణ, మెనేజర్ శ్రీకాంత్ తదితరులున్నారు.



## రాష్ట్రస్థాయి సైన్స్ ఇన్స్పైర్ కు బ్రిలియంట్ స్కూల్ విద్యార్థి ఎంపిక

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 13 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి బ్రిలియంట్ స్కూల్ విద్యార్థి బసవరాజు శివరాం చరణ్ రాష్ట్రస్థాయి సైన్స్ ఇన్స్పైర్ కు ఎంపిక. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఒక్క విద్యార్థి సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకుంటూ సమాజం నుండి మూఢనమ్మకాలను తొలగించి, నిత్య అన్వేషణ చేస్తూ బావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రోత్సహించిన సైన్స్ అధ్యాపకులు కానుగు సతీష్ ను ఎమ్మెల్యే అభినందించారు.

## డాక్టర్ రాజగోపాల్ మీద చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకోవాలి : డాక్టర్ శిల్ప గైనకాలజిస్ట్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 13 : డాక్టర్ శిల్ప హైదరాబాద్, చౌటుప్పల్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ హస్పటల్ గైనకాలజిస్ట్ గా గత నాలుగు నెలలుగా విధులు నిర్వహిస్తున్నారు. విధులు సక్రమంగా నిర్వహిస్తున్న సి హెచ్ సీ సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాజగోపాల్ మానసికంగా వేధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అలాగే వ్యంగ్యంగా మాట్లాడుతూ పని చేసే హాస్పిటల్ సిబ్బంది ముందు అవమానకరంగా మాట్లాడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో 5- 12- 2024 రోజున ఫిర్యాదు చేయడం జరిగింది. విధులకు భంగం కలిగిస్తూ నన్ను మనోవేదనకు గురి చేస్తున్నాడు. అతని మీద చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు తగిన న్యాయం చేయాలని పత్రికా ప్రకటన ద్వారా డాక్టర్ శిల్ప తెలియజేయడం జరిగింది.

# నేరపూరిత సమాజమే అల్లం కిరణ్‌ను చంపేసింది

**::: అల్లం నారాయణ**

**మానవీయ సమాజాన్ని పెంపొందించే సైన్స్ కావాలి: అల్లం రాజయ్య**






మిర్యాలగూడ డిసెంబర్ 13:-(వార్తమిర్రర్): అభివృద్ధి చెందిన దేశాలని చెప్పుకుంటున్న అగ్రరాజ్యాలలో నేర పూరిత ఆలోచన విధానం నానాటి కి పెరిగిపోవడం వలన అనేక అలజడులకు అశాంతులకు కారణమవుతుందని మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడలోని లోటస్ హై స్కూల్ లో అల్లం కిరణ్ 17వ వర్ధంతిని అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ మెదడులో రక్త ప్రసన్న వ్యవస్థ గురించి తెలుసుకోవడం ద్వారా మానవాభివృద్ధి జరుగుతుందని అల్లం కిరణ్ ఆశించాడని, కానీ అల్లం కిరణ్ సంకల్పం నెరవేరకముందే అగ్రరాజ్యం అతని ఆశయాలను ఆర్పేసిందని అన్నారు. ఆనంతరం అల్లం రాజయ్య మాట్లాడుతూ అల్లం కిరణ్ ఎంచుకున్న మార్గం శాస్త్రీయ విద్యా విధానమని, ఉత్పత్తిలో మార్పు తీసుకురానంత వరకు ఆ ఉత్పత్తి సమాజానికి ఉపయోగపడునంతవరకు సామాజిక అభివృద్ధి చెందదని కిరణ్ నమ్మేవాడని అన్నారు. తదనంతరం టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థుల విద్యార్థులకు మెమొంటోలు మెడల్స్ బహూకరించారు. శనివారం మహబూబ్ నగర్లో సమూహ రైటర్స్ సెక్యులర్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కరపత్రాన్ని అల్లం రాజయ్య, అల్లం నారాయణతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో అల్లం శోభారాణి, సీనియర్ జర్నలిస్టు పున్నా కృష్ణమూర్తి కవి రచయిత మోహన్ ఋషి, సమూహ రైటర్స్ ఫోరం కస్తూరి ప్రభాకర్, సీనియర్ సైంటిస్టు మర్రి మనోహర్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, కొండల్ రెడ్డి, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, మట్టిమనిషి వేనే పల్లి పాండురంగారావు, లోటస్ హై స్కూల్ కరస్పాండెంట్ చైర్మన్ వరప్రసాద్, శ్యాంసుందర్రెడ్డి, ఉదయ, డాక్టర్ సాహితీ, బీసం రామయ్య పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్





దేవరకొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్ : దేవరకొండ మండలంలోని తాటికొల్ గ్రామం నుండి కొమ్మేపల్లి (వయా గొల్లపల్లి) వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం,అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రోడ్డు సరిగా లేక ప్రయాణానికి ఆయా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు అని అన్నారు. పనులలో నాణ్యత లోపాలు జరగకుండా నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కలను నెరవేర్చిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి అరుణ సురేష్ గౌడ్, మాజి ఎంపీపీ జాని యాదవ్, మాజీ సర్పంచ్ ధనలక్ష్మి బాల నారాయణ,మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,సీనియర్ నాయకులు తీపార్థీ రూక్మా రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,చందంపేట మండల పార్టీ అధ్యక్షులు బధ్య నాయక్, తూమ్ నాగార్జున రెడ్డి,ఉప సర్పంచ్ రవి, పల్సా కటం గౌడ్, PACS డైరెక్టర్ సత్యనారాయణ,రమణా,మాజి ఎంపీటీసీ మంజుల మోతిలాల్ నాయక్,ఎంపీడీఓ డానియల్, ఏఈ పంచాయతీ కార్యదర్శి మూర్తి,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫేర్ ఉపయోగపడుతుంది: గడ్డం ప్రసాద్‌కుమార్

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత) డిసెంబర్ 13 : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్తగాడి తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా విద్యా శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ విజ్ఞాన ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు,బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేసిన స్పీకర్ ఈ విజ్ఞాన ప్రదర్శనను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫేర్ ఉపయోగపడుతుంది.ఆధునిక కాలంలో సైన్స్, టెక్నాలజీ అనేవి మనుషుల జీవితాలలో భాగం అయ్యాయి.ఈరోజు మనం ఉపయోగిస్తున్న, వాడుతున్న ప్రతి వస్తువు పరిశోధనల ద్వారా ఆవిష్కరించినవి.విద్యార్థులు వినూత్నంగా ఆలోచనలు చేయాలి. అప్పుడే గుర్తింపు వస్తుంది.న్యూటన్, ఐనిస్టిన్, సివి రామన్ ఇలా డిఫరెంట్ గా ఆలోచనలు చేసి గొప్ప శాస్త్రవేత్తలు అయ్యారు.ఆవిష్కరణ లకు అంతం లేదు, ప్రస్తుతం వాడుతున్న వాటికంటే ఇంకా ఆధునిక, సౌకర్యవంతమైన వస్తువులు వస్తే వాటికి డిమాండ్ ఉంటుంది. కార్లు, కంప్యూటర్లు, ఫోన్, ఇంటర్నెట్, విమానాలు, రాకెట్లు ఎన్ని మార్పులు వచ్చాయి, ప్రతి సంవత్సరం అడ్వాన్స్ మోడల్స్ వస్తున్నాయి. మొదట బ్లాక్ అండ్ వైట్ టీవీ స్థానంలో కలర్ టీవీ లు వచ్చాయి, ఇప్పుడు ప్లాస్మా టీవీ లు, వాల్ పేపర్ టీవీ లు వస్తున్నాయి. గతంలో ల్యాండ్ లైన్ ఫోన్ ఉండేది, తర్వాత కీ పాడ్ ఫోన్, ఇప్పుడు స్మార్ట్ ఫోన్, భవిష్యత్తులో ఇంకా ఎంత ఆధునికం అవుతుందో చూడాలి. మీరు కూడా ప్రస్తుతం కాకుండా ఫ్యూచర్ లో ఎలా ఉండాలి, ఎలాంటి వస్తువులు ప్రజలకు ఉపయోగపడుతాయని ఆలోచించాలి. అవి ఇప్పటి కన్నా మెరుగ్గా ఉండాలి. ఈ భూమి మీద మనుషులే కాదు జంతువులు, పక్షులు, జలచరాలు, చెట్లు అన్ని ఉన్నాయి.ప్రస్తుతం కాలుష్యంతో వాతావరణం దెబ్బతింటుంది.కాలుష్యాన్ని కంట్రోల్ ఎలా



చేయాలి అని మీరు కూడా ఆలోచన చేయాలి, పరిశోధనలు చేయాలి, పరిష్కారం కనిపెట్టాలి. వ్యవసాయ రంగంలో తక్కువ నీటితో పంటలు ఎలా పండించాలి, రైతులకు మంచి దిగుబడులు వచ్చే విదంగా పరిశోధనలు చేయాలి, రైతులకు మేలు చేయాలి. మీరు కూడా మంచిగా చదువుకుని, మంచి సైంటిస్టులు కావాలని, అందరికీ ఉపయోగపడే మంచి ఆవిష్కరణలు చేయాలని విద్యార్థిని విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు.తెలిపారు

# అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలు యూనివర్సిటీలే భర్తీ చెయ్యాలి

**నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బైరు నాగరాజు గౌడ్**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 13.... స్వయంప్రతి గల యూనివర్సిటీలను నిర్వీర్యం చెయ్యొద్దని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బైరు నాగరాజుగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఓయూలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ నియామక మండలి పేరుతో నిర్లక్ష్యం చేసి యూనివర్సిటీ ల బిల్లును అసెంబ్లీలో పాస్ చేసినా ఇంకా గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉంది ఈ కమిషన్ ద్వారా భర్తీ కూడా తీవ్ర జాప్యం జరిగే అవకాశం ఉంది వెంటనే ఏ యూనివర్సిటీల నియమాకాలు ఆ యూనివర్సిటీలు పరీక్ష పెట్టి మెరిట్ ద్వారా భర్తీ చెయ్యాలనీ నిరుద్యోగ జేఏసీ ప్రభుత్వాన్ని కోరుతున్నామని చెప్పారు.యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న వివిధ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు..ఎన్నో ఏళ్లుగా యూనివర్సిటీల్లో రిక్రూట్‌మెంట్ లేకపోవడంతో ఖాళీల సంఖ్య పెరిగిందన్నారు. గత ప్రభుత్వం ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి ప్రత్యేక నియామక బోర్డును ఏర్పాటు చేసిందన్నారు.అసెంబ్లీలో ఆమోదించిన ఈ బోర్డు బిల్లు ఆమోదం కోసం ప్రభుత్వం బిల్లును గవర్నర్‌కు పంపిందని, గవర్నర్ బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు పంపారని పేర్కొన్నారు.అప్పటి నుంచి ఈ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఈ ఖాళీ పోస్టుల భర్తీపై దృష్టి సారించిందన్నారు.అయితే రాష్ట్రపతి వద్ద అపాయింట్‌మెంట్ బోర్డు బిల్లు పెండింగ్‌లో ఉండగా మరో ఏజెన్సీ ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయడం సాధ్యం కాదని భావిస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని గతంలో ఆమోదించిన అపాయింట్‌మెంట్ బోర్డు బిల్లును ఉపసంహరించుకోవాలని యోచిస్తున్నారని చెప్పారు.ఆ తర్వాత ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి నియామకాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే అధికారులు ప్రాథమిక కసరత్తు పూర్తి చేశారు. కమిషన్ ఎలా ఉండాలి?

**ప్రత్యేక చట్టం తీసుకురావాలా? లేక ఆదేశాలతో ఏర్పాటు చేయవచ్చా?**

స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వంటి అంశాలు రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్లతో (వీసీలు) ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించాయి.ఈ వీసీల సమావేశం శుక్రవారం ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన జరగనుంది.ఇందులో వచ్చే ఏడాదిలో అమలు చేయనున్న కొత్త సిలబస్ రూపకల్పనపై చర్చించే అవకాశం ఉంది.వచ్చే ఏడాది నుంచి డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కోర్సుల సిలబస్‌లో మార్పులు చేయాలని ఇప్పటికే నిర్ణయించారు.విద్యార్థులు ఆయా రంగాల్లో ఉపాధి, ఉద్యోగాలు పొందేలా ఈ సిలబస్ రూపొందించారు.ఆయా యూనివర్సిటీల్లో నాణ్యత పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై కూడా చర్చించనున్నారు.



## యువజన కాంగ్రెస్ నేత సికీలమెట్ల సాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : మునుగోడు నియోజకవర్గం లో పార్టీ కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుండే నా మిత్రుడు సికీలమెట్ల సాయి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిన,సంస్థాన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి , సికిలమెట్ల సాయి కి శాలు వాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఈ సందర్భంగా ఉప్పల లింగస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ యువజన నాయకులు, మన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లి, మన ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని తెలిపారు, సికీలమెట్ల సాయి కాంగ్రెస్ వీరాభిమాని అని తాను కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు అనుక్షణం పనిచేస్తారని తెలిపారు ఉప్పల లింగస్వామి




## అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలి: ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి

శంకర్‌పల్లి డిసెంబర్ 13 (వార్త మిర్రర్) : విద్యార్థులు చిన్నతనం నుండే తప్పనిసరిగా అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ విద్యార్థులకు డెమో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ ఇంజన్ పనిచేసే విధానం, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే 112 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందిస్తే, ఫైర్ ఇంజన్ అక్కడకు వచ్చి మంటలు ఆర్పడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్, అకాడమిక్ డైరెక్టర్ పావని, ఇన్చార్జి అర్చన, ఉపాధ్యాయులు, ఫైర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

కొండ మల్లేపల్లి డిసెంబర్ 13 వార్త మిర్రర్: లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కొండ మల్లేపల్లి మండలం చింత చెట్టు తండా లో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో తండాలోని ప్రజలకు పరీక్షలను నిర్వహించారు. ఆనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ చింత చెట్టు తండా లో ఉచిత నేత్ర వైద్య శిబిరం ద్వారా 50 మందికి ఉచిత నేత్ర వైద్య, చికిత్సలు నిర్వహించామని అందులో 9 మందికి శాస్త్ర చికిత్స చేయాల్సిందిగా నిర్ధారించారని. ఆమె తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సేవలను గ్రామీణ ప్రజలు ఉపయోగించుకోవాలని అని ఆమె అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ద్వారా పరీక్షలు నిర్వహించి వేలాది మందికి. కంటి చూపును అందించింది అని తెలిపారు. అనంతరం పరీక్షలు చేయించుకున్న వారికి కంటికి సంబంధించిన మందులను పంపిణీ చేశారు. వారితోపాటు సభ్యురాలు నారని బాలమణి, సాయి తేజ తండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో నిత్యవసరాల సరుకులు పంపిణీ

దేవరకొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్ : లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో సహస్ర ట్రెజరర్ మధుబాల తండ్రి మిరియాల సంగీతరావు జన్మదిన సందర్భంగా దేవరకొండ పట్టణానికి చెందిన జంగిడి సుధాకర్ కుటుంబానికి నిత్య అవసరాల బియ్యం సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్త్ర ప్రెసిడెంట్ శిరందాసు శివ పార్వతి, సహస్ర ట్రెజరర్ మిరియాల మధుబాల, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వనజ, చార్టెడ్ ప్రెసిడెంట్ ఉన్న శైలజ డిసి చేరుపల్లి జయలక్ష్మి డిసి మోర శ్రీదేవి గంధం కరుణశ్రీ నారాయణ బాలమణి గుర్రం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలకు నిరసనగా ఈ నెల 27వ తేదీన ఎస్ఈలకు వినతిపత్రం

విశాఖపట్నం వార్త మిర్రర్ : బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తూఫాన్ వర్షాలు కారణంగా పంటలు దెబ్బ తిన్నాయి రైతులను ఆదు కోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది 13 తేదీన అన్ని జిల్లాల వ్యాప్తంగా కలెక్టర్లను కలిసి వినతిపత్రం సమర్పిస్తాము తగ్గి స్తామని చెప్పి కరెంట్ చార్జీలు కూటమి ప్రభుత్వం పెంచింది ఆరు స్లబ్ లో చార్జీలు భారం ప్రజలపై మోపింది పెంచిన విద్యుత్ చార్జీ లను వెంటనే తగ్గించాలి ఎన్ని కలకు ముందు విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా ఈ నెల 27వ తేదీన ఎస్ ఈ లకు వినతి పత్రం సమర్పిస్తాం కంటైనర్ షిప్ లో డ్రగ్ ఉందని చెప్పి చివరికి ఏమీ లేదని తేల్చారు ఇంటర్ పోల్,ఆపరేషన్ గరుడ పేరుతో విచారణ జరిపి ఏమీ లేదన్నారు అత్యున్నతమైన సంస్థలు ఏ విధంగా వేక్ గా విచారణ జరుగు తాయి అంతర్జాతీయ స్థాయిలో మన దేశం పరువు పోదా ఫెయిల్ అయిందుకు అధికారులపై ఏమి చర్యలు తీసుకుంటారు వైజాగ్ కేంద్రంగా డ్రగ్స్ రవాణా జరగక పోవడం సంతోషం సిబిఐ విచారణ జరిగిన తీరుపై ప్రధాని హెూం మంత్రికి లేఖల రాస్తాను టిడిపి హయాంలో వేసిన సిట్ బహిర్గతం చేయాలి ఎవరు తప్పు చేస్తే వారి మీద చర్యలు తీసు కోవాలి చంద్రబాబు పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు నాడు నేడు ద్వారా స్కూల్ లో చేసిన అభి వృద్ధిని మరోసారి ప్రజలకు చూపించారు నాడు నేడు ద్వారా స్కూల్స్ లో మిగతా పనులను పూర్తి



చేస్తామని చెప్తే బాగుండేది ధాన్యం కొనుగోలుపై పరుచూరి బ్రదర్స్ లా నాదెండ్ల మనోహర్ మాట్లాడటం సరికాదు వాస్తవాలు మాట్లాడాలని అన్నారు

# ఎల్ఐసి ఏజెంట్ల కమిషన్ పెంచాలి

విశాఖ పట్నం వార్త మిర్రర్ : యాఫీ ఆధ్వర్యంలో విశాఖ దక్షిణ నియోజక వర్గం పరిధి డాబా గార్డెన్స్ లో గల ఎల్ ఐ సి కార్యాలయం ఆవరణలో శుక్ర వారం మహాధర్నా జరిగింది. ఇందులో శ్రీకాకుళం జిల్లా, విజయనగరం జిల్లా, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం సిటీ నుండి ఏజెంట్ మిత్రులు మొత్తం 2,500 మంది వచ్చారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, భారత దేశం లో అనేక వ్యాపార సంస్థలు ఉన్నాయి. కానీ, ఎల్ ఐ సి సంస్థ అత్యంత విశ్వాస వంత మైన, నమ్మక మైన సంస్థగా ప్రధమ స్థానంలో ఉంది అంటే దానికి ముఖ్య కారకులు ఏజెంట్లు అని స్పష్టం చేశారు. అటువంటి ఏజెంట్లకు ఎప్పుడో 1938 వ సంవత్సరం లో ఇస్తున్న కమిషన్ పెంచమని అడిగితే 01-10-24 నుండి కమిషన్ తగ్గించింది అని విచారం వ్యక్తం చేశారు. క్లాబాక్ క్లాజ్ అని పెట్టి పాలసీ దారుడు కట్టే పాలసీ రద్దు చేసుకుంటే అప్పుడి వరకు ఇచ్చిన ఏజెంట్ కమిషన్ తిరిగి తీసుకోకపోవడం ఎంతో దారుణం అని మండి పడ్డారు. తక్కువ ఇన్కమ్ వారితో పాలసీ లు చెయ్యకుండా మినిమం పాలసీ ని 2 లక్షలకు పెంచారు అని గుర్తు చేశారు. దానిని ఒక లక్ష నుండి పాలసీ లను ఇవ్వాలని కోరారు. పాలసీ లపై తీసుకున్న లోన్ పై వడ్డీలను తగ్గించాలి. పాలసీ పై జి ఎస్ టి ని తొలగించాలి అని కోరారు. గ్రూప్ ఇన్స్యూరెన్స్ 85 సంవత్సరాల వరకు పెంచాలని కోరారు. ఏజెంట్ డబ్బులతోనే గ్రూప్ ఇన్స్యూరెన్స్ రూ. 25 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. సభలో పాల్గొన్న నాయకులు సభ అధ్యక్షులు బి. తిరుమల రావు, డివిజన్ అధ్యక్షుడు ముఖ్య అతిథి పొలిటికల్ అఫైర్స్ చైర్ మాన్ ఎన్. గజపతి రావు, ఎన్.వి.ఆర్. వెంకటేశ్వర రావు డివిజన్ సెక్రటరీ వి.వి.ఎస్. కామేశ్వర రావు కోశాధికారి, డి.శివకుమార్, సౌత్ జోన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ, పి.నాగేంద్ర రావు,, అల్




ఇండియా ఎక్స్ ట్రెజరర్, బి.వి.రమణ, సౌత్ జోన్ ఈసి మెంబెర్, సి.వి.రవి కుమార్ , అల్ ఇండియా ఈ సి మెంబర్, కె.వి. రమణ, అల్ ఇండియా ఈ సి మెంబర్ , ఎన్ వి ఆర్ వెంకటేశ్వర రావు డివిజన్ సెక్రటరీ, లియాపి, అధిక సంఖ్యలో ఎల్.ఐ. సి. ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# మంత్రివర్గ విస్తరణలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు చోటు కల్పించాలి

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మీ తిరుపతి



దేవరకొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్ : దేవరకొండ గిరిజన ముద్దుబిడ్డ, నియోజకవర్గ శాసనసభ్యులు పేదల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్న వ్యక్తి నేనావత్ బాలునాయక్ అని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రతాప్ నగర్ మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మీ తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మంత్రివర్గ విస్తరణలో ఒక గిరిజన మంత్రిగా ఎమ్మెల్యే బాలునాయక్ ను నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని ఆమె తెలిపారు.దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్లే దిశగా ఎమ్మెల్యే బాలునాయక్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆమె అన్నారు.ముఖ్యంగా దేవరకొండ నియోజకవర్గం లో పూర్తిగా గిరిజనుల ప్రాంతమైన గిరిజనులకు వ్యాపార పరంగా ఉద్యోగ పరంగా నియోజకవర్గంలో ఎటువంటి పరిశ్రమలు కానీ ఫ్యాక్టరీ లు గాని లేవని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాలు గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి నేర్చుకోలేదని ఆమె అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతమైన గిరిజన నియోజకవర్గంలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరు పేదలు ఎక్కువగా ఉండే నియోజకవర్గం గత 30 సంవత్సరాల నుండి దేవరకొండ మారుమూల ప్రాంతం నియోజకవర్గం అయినా తెలంగాణ రాష్ట్రంలో దేవరకొండకు ఏ ప్రభుత్వము అయినా మంత్రి వర్గంలో చోటు కల్పించలేదు.నేనావత్ బాలు నాయక్ కు సామాన్య కార్యకర్త నుంచి జెడ్పిటిసిగా, మార్కెట్ కమిటీ చైర్మన్ గా,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గా, జిల్లా పరిషత్ చైర్మన్ గా, రెండోసారి శాసన సభ్యులు గా భారీ మెజార్టీతో గెలిచి ప్రజల యొక్క అభిమానాన్ని పొందారనీ వారు అన్నారు..మంత్రిగా అవకాశం ఇస్తే ఈ నియోకవర్గ ప్రజలకు మరింత చేరువై ఈ ప్రాంతంలో పెండింగ్లో ఉన్నటువంటి నక్కలగండి ప్రాజెక్ట్, ఎస్ ఎల్ బి సి,మహిళా డిగ్రీ కళాశాల, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజ్, కల్వకుర్తి ఎత్తిపోతల, డిండి ప్రాజెక్టు అభివృద్ధి ద్వారా, లింక్ కెనాల్ ద్వారా, చాలా చెరువులు కుంటలు నిండి గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలకు సాగునీరు అందే అవకాశం ఉంటుంది అని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజ్ లనిర్మాణం,కొండ భీమనపల్లి చెరువు మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు నూతన ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు మొదలైనా అభివృద్ధికి నోచుకొని విషయాలు చాలా ఉన్నాయి అని ఆమె అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పాలనలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తున్నారని ఆమె అన్నారు.ప్రస్తుతం జరిగే మంత్రివర్గ విస్తరణలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబం నుండి విద్యార్థి దశ నుండే కాంగ్రెస్ పార్టీలో కీలక భూమిక చురుగ్గా పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా గిరిజనుల ఆరాధ్య దైవంగా బాలు నాయక్ ఎదిగాడని ఆమె పేర్కొన్నారు. గిరిజనులు ఎమ్మెల్యే బాలు నాయక్ విజయంలో కీలక పాత్ర పోషించాలని రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే దిశగా ఆయన పని చేస్తున్నారని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటే గిరిజనులకు అమితమైన ప్రేమ ఎనలేని భక్తి అని ఆమె తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఆనాడు ఇందిరా గాంధీ తీసుకున్న నిర్ణయానికి గిరిజనులు ఇప్పటికీ ఇందిరాగాంధీని దేవతగా కొలుస్తారని ఆ ఫలితమే దేవరకొండ నియోజకవర్గం గిరిజన ఎమ్మెల్యే బాలు నాయక్ సేవలు అందిస్తున్నారని ఆమె తెలిపారు.ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి ప్రదాత ప్రజల మనిషి,నిరంతరం ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తిత్వం కలిగిన మనిషి బాలు నాయక్ అని వారికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వర్గంలో చోటు కల్పించి మారుమూల ప్రాంతమైన దేవకొండను అభివృద్ధి పథంలో నడిపించుటకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారని ఆమె అన్నారు..

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన కొర్ర రామ్‌సింగ్



**దేవరకొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామానికి చెందిన పులిజాల రాంబాబు గత రెండు రోజుల క్రితం బొడ్డుపల్లి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లో బి.యన్.రెడ్డి నగర్ లోని హిమగిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాంబాబును శుక్రవారం నాడు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు మానసికంగా కృంగిపోకుండా ఉండాలని అధర్య పడకూడదని ధైర్యం ఇచ్చారు. గాయపడిన రాంబాబు త్వరగా కోలుకోవాలని ఆయన తెలియజేశారు.**



## బిఆర్ఎస్, బిజెపి పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన గుడిపల్లి గ్రామస్తులు

గుడిపల్లి డిసెంబరు 13 వార్త మిర్రర్ : గుడిపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూరబోయిన రమేష్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి వర్ర శ్రీను, బీజేపీ సీనియర్ నాయకులు భూతం యాదగిరి, వార్డు సభ్యులు ఆంజనేయులు, పలువు చెరువు డైరెక్టర్ వెంకటయ్య తో పాటు 50 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుత సంక్రాంతి పండుగ తర్వాత అర్హులైన వారందరికీ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయబోతున్నాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసి విస్తృతంగా ప్రచారం చేయాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడియా నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తీపర్తి రూక్మ రెడ్డి,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,తెర సత్యనారాయణ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, ఎంపీటీసీలు చంద్ర రెడ్డి,నారాయణ నాయక్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్,కాంగ్రెస్ నాయకులు వెంకన్న స్వామి,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు బాగు పడుతుందని, అలాంటి విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు చేతునందించాలి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బీమిడి ప్రదీప్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 13 : అన్నిదానాల్లో విద్యాదానం గొప్పదని, విద్యను ప్రతి ఒక్కరికి పంచుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బీమిడి ప్రదీప్ జీ అన్నారు. తన జన్మదినం పురస్కరించుకొని చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో శుక్రవారం వాలంటరీ ఉపాధ్యాయునిలకు ప్రదీప్‌జీ వేతనాన్ని అందజేశారు. అనంతరం ప్రదీప్‌జీ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను గమనించి తనవంతుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు బాగు పడుతుందని , అలాంటి విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయూతనందించాలని అన్నారు. గ్రామంలోని యువత తమ జన్మదిన వేడుకల సందర్భంగా సామాజిక సేవలు కార్యక్రమాలు చేపడితే బాగుటుందని అభిప్రాయపడ్డారు. అంతకుముందు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రదీప్‌జీని పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య , సింగిల్ విండో వైస్ చెర్మన్ చెన్నగోని అంజయ్య ,దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి కృష్ణ , మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, రాచకొండ నర్సింహా, బోడిగె ఆనంద్, గంగాపురం నరహరి, ధర్నె ఉపేందర్, బాతరాజు రాజీవ్, పులిగిల్ల ఇస్తారి, తూర్పింటి ఎల్లయ్య, పులిగిల్ల బిక్షమయ్య, చొప్పరి సాయి కుమార్, చేగురి దేవేందర్, మైలారం రాము తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కోదండరామ్‌ను కలిసిన ఓయూ ఔట బృందం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 13.... ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సంఘం (OUTA) వయో పరిమితి పెంపు అంశంపై తెలంగాణ శాసన మండలి సభ్యుడు ప్రొఫెసర్. ఎం. కొదండరాంను శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కొదండరాం సానుకూలంగా స్పందిస్తూ ఈ అంశాన్ని తెలంగాణ ముఖ్యమంత్రికి సూచిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశం ద్వారా ఉపాధ్యాయుల సంఘం ఆత్మవిశ్వాసం పెరిగిందని, త్వరలో సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిందన్నారు.తెలంగాణలో ఉన్నత విద్యా రంగ అభివృద్ధి కోసం ఓయూ ఔట నిరంతరం కృషి చేస్తోందన్నారు.



## వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ఆత్మహత్య

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 13 : వేరువేరు సంఘటనలో ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న ఘటన జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని ధర్మాజీపేట గ్రామానికి చెందిన భూక్య మల్లేశ్వరి (20) ఇష్టం లేని పెళ్లి చేసుకోలేక జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మరో ఘటనలో వీరాపూర్ గ్రామానికి చెందిన ఇప్ప రాజలింగం (63) గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయికల్ ఎస్ఐ సుదీర్ రావు తెలిపారు.